## మొదటిపేజీ తరువాయి

## అరడజన్ మేయర్లు మిత్ర పక్షాలకేనా...16న తొలి సిటింగ్ ?

టీడీపీ సంగతి ఏమిటి అన్నది కూడా ఉంది. ఏపీలో విశాఖ పెద్దది, ఆ తరువాత విజయవాడ ఉంది, తిరుపతి కూడా కీలకంగా ఉంది. దాంతో ఈ మూడూ మిత్రులు కోరితే టీడీపీ ఇస్తుందా అన్నది కూడా సందేహంగా ఉంది.

**మూడు పార్టీలలోనూ :**స్థానిక సంస్థలలో తమ క్యాడర్ ని కాపాడుకోవాలని మిత్ర పక్షాలు చెబుతూంటే టీడీపీది అదే సమస్య కదా అని అంటున్నారు. ఇప్పటికే తాము 2024 ఎన్నికల్లో సీట్లు త్యాగాలు చేశామని ఇపుడైనా తమకు చాన్స్ ఇవ్వకపోతే ఎలా అన్నది టీడీపీ తమ్ముళ్ల మాటగా ఉంది. పైగా తమకు బలం ఉంది అని మిత్రులు అనవచ్చు కానీ వారి కంటే ఎక్కువ బలం క్షేత్ర స్థాయిలో టీడీపీకి ఉంది కదా అని గుర్తు చేస్తున్నారు దాంతో ఈ సీట్ల పంచాయతీ ఎలా ఒక కొలిక్కి వస్తుంది అన్నది మాత్రం చూడాలనే అంటున్నారు.

**జెడ్పీ పీఠాలు సైతం :**మరో వైపు చూస్తే జనసేన 21 సీట్లలో గెలిచింది. బీజేపీ 8 సీట్లలో గెలిచింది. అలా ముప్పయి దాకా అసెంబ్లీ నియోజకవర్గాలలో మిత్ర పక్షాలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికే వదిలేయాలంటే దానికి తమ్ముళ్ళు ససరేమిరా అంటారని చెబుతున్నారు. అదే విధంగా జనసేన అయితే గోదవారి జిల్లాలలో రెండు జెడ్పీ పీఠాలు,. అలాగే ఉత్తరాంధ్రాలో ఒకటి, తిరుపతి అన్నమయ్య జిల్లాలలో మరో రెండూ వంతున కోరుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. బీజేపీ కూడా జిల్లా పరిషత్ చైర్మన్లు తమకు సైతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది.

**ఐక్యతతోనే అంతా :**అయితే ఎవరికి ఎన్ని సీట్లు అన్నది ఒక ఎత్తు అయితే అంతా కలసి 2024 నాటి ఐక్యతను కొనసాగించాలన్నదే ప్రధాన అజెండాగా చేసుకుని ఈ చర్చలు సాగుతాయని అంటున్నారు. ఆ విధంగా విశాలమైన ప్రయోజనాల కోసం ఆలోచిస్తేనే తప్ప సీట్ల తకరారుకు సరైన పరిష్కారం దక్కదని అంటున్నారు.

## ఆరోపణలు ఆపకపోతే ప్రజాగ్రహం తప్పదు

బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విజయ వాడ లోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లా డారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో కేవలం 148 రోజుల రికార్డు వ్యవధిలోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశామని దుర్గేశ్ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు దక్కకూడదనే దురుద్దేశంతో వైఎస్సార్‌సీపీ ఏకంగా 335 పిటిషన్లు వేసిందని ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు తీవ్రంగా మందలించడం వైఎస్సార్‌సీపీకి తగిలిన గట్టి చెంపపెట్టు అని ఆయన వ్యాఖ్యానిం చారు.నోటిఫికేషన్ విడుదల నుంచి మెరిట్ జాబితాల ప్రకటన, ఫిర్యాదుల పరిష్కారం వరకు ప్రతి అంశాన్ని పబ్లిక్ డొమైన్‌లో ఉంచి నియామక ప్రక్రియను చేపట్టామని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల విషయంలో రోస్టర్, హారిజాంటల్ విధానాలను కచ్చితంగా పాటించామన్నారు. కనీస అవగాహన లేకుండా 'బ్రిడ్జ్' క్రీడపై వైఎస్సార్‌సీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేసిందని, ఇప్పుడు మంత్రి నారా లోకేశ్ మరో డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించడంతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించాయని దుర్గేశ్ పేర్కొన్నారు.

## రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించొద్దు

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. క్రీడల కోటాలో జరిగిన అక్రమాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని జగన్ అన్నారు. అసలు జరగని క్రీడలకు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి, కొందరికి పరీక్ష కూడా నిర్వహించకుండానే ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ఆ తప్పుడు సర్టిఫికెట్లను ధ్రువీకరించింది, నియామకాలు జరిపింది కూడా వారేనని విమర్శించారు. ఈ విషయంపై అధికారులు కూడా సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారని, సమర్పించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లు అసలైనవో కావో నిర్ధారించలేకపోతున్నారని తెలిపారు. ఈ కుంభకోణంపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఎందుకు స్పందించడం లేదని జగన్ ప్రశ్నించిన నేపథ్యంలో, తాజాగా లోకేశ్ ఓ వీడియో ఆధారంతో కౌంటర్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మెగా డీఎస్సీ: కూటమి ప్రభుత్వంపై జగన్ మరోసారి ఫైర్

77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే, డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా, ఆ 77 మార్కులు ఎస్‌జీటీ పోస్టుకు అవసరమైన పేపర్‌కు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్‌లో వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు.

2018 టెట్ స్కోర్‌తోనే ఉద్యోగానికి అర్హత ఉంటే, ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగలరా? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా? అని ప్రశ్నిస్తూ, దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.

## పవన్‌కు కేరళ సీఎం థ్యాంక్స్.. అసలు కథ ఇదే!

శ్రీ భగవతి అమ్మ ఆలయాలను సందర్శించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ పర్యటన తనకు భక్తి, శాంతి, ప్రశాంతతను అందించిందని పవన్ పేర్కొన్నారు. తనకు సహకరించిన కేరళ సీఎం వీడీ సతీశన్, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

పవన్ వ్యాఖ్యలకు సతీశన్ స్పందిస్తూ.. విశ్రాంతి, కోలుకోవడానికి కేరళను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. కేరళ ప్రజల ఆప్యాయత, పురాతన ఆలయాల దర్శనం పవన్‌కు ప్రశాంతతను అందించాయని తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. పవన్ పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మరోసారి ఆయనకు కేరళలో ఆతిథ్యం ఇవ్వడానికి ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.

**'ఆయుర్వేదం' నుంచి 'వెల్‌నెస్ టూరిజం' వరకు..**

పవన్ కేరళలో అడుగుపెట్టడం వెనుక ప్రధాన కారణం రాజకీయ పర్యటన కాదు. భుజానికి శస్త్రచికిత్స అనంతరం తదుపరి చికిత్స కోసం ఆయన అక్కడ ఆయుర్వేద వైద్యం తీసుకుంటున్నారు. దీంతో ఆయన పర్యటనకు సహజంగానే కేరళ ఆయుర్వేదం మరోసారి ప్రాధాన్యం సంతరించుకుంది. కేరళకు ఇప్పటికే ఆయుర్వేదం, ప్రకృతి చికిత్స, యోగా, సంప్రదాయ వైద్య విధానాలు ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. దేశ, విదేశాల నుంచి వెల్‌నెస్ టూరిజం కోసం కేరళకు వచ్చే వారికి ఇవి కీలక కారణాలుగా నిలుస్తుంటాయి.ఇలాంటి సమయంలో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న పవన్ కల్యాణ్ స్వయంగా కేరళను చికిత్స, విశ్రాంతి కోసం ఎంచుకోవడం.. ఆ రాష్ట్రానికి ఒక రకంగా ఆర్గానిక్ ప్రమోషన్ లాంటిదేనని చెప్పొచ్చు.

**ఆలయాలు.. ఆయుర్వేదం.. ఆతిథ్యం**

పవన్ పోస్టులో మరో ఆసక్తికరమైన అంశం ఉంది. ఆయన కేవలం చికిత్స గురించి మాత్రమే మాట్లాడలేదు. కేరళ ప్రజల ఆప్యాయతతో పాటు అక్కడి ఆలయాల గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంటే పవన్ పర్యటనలో మూడు అంశాలు ఒకేసారి హైలైట్ అయ్యాయి. ఆయుర్వేద చికిత్స, కేరళ సంప్రదాయం, ఆలయ పర్యాటకం.. ఇది కేరళ పర్యాటక రంగం ప్రచారం చేసే 'వెల్‌నెస్ కల్చర్' కాన్సెప్ట్‌కు కూడా దగ్గరగా ఉంటుంది. చికిత్స కోసం వెళ్లిన వ్యక్తి.. అక్కడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని కూడా ఆస్వాదించి ప్రశంసించడం ద్వారా కేరళకు ఉన్న బహుముఖ ఆకర్షణ మరోసారి తెరపైకి వచ్చింది.

**కాంగ్రెస్ సీఎం.. ఎన్డీయే నేత.. అయినా వ్యక్తిగత ఆత్మీయత**

ఇక ఈ సంభాషణకు మరో రాజకీయ కోణం కూడా ఉంది. వీడీ సతీశన్ కాంగ్రెస్‌కు చెందిన కీలక నేత..పైగా సీఎం. పవన్ కల్యాణ్ ఏపీలో ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామి. దేశ రాజకీయాల్లో ఈ రెండు వర్గాలు అనేక అంశాలపై భిన్నమైన వైఖరులు తీసుకుంటుంటాయి. అయినప్పటికీ పవన్ ఆరోగ్యంపై కేరళ సీఎం ఆప్యాయంగా స్పందించడం.. పవన్ సైతం కేరళ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పడం.. రాజకీయాలకు అతీతంగా సాగిన మర్యాదపూర్వక సంభాషణగా నిలిచింది.

ఇది ప్రస్తుతం సోషల్ మీడియాలో కూడా ఆసక్తిని కలిగిస్తోంది. రాజకీయ ప్రత్యర్థిత్వం ఉన్నప్పటికీ వ్యక్తిగత మర్యాద, రాష్ట్రాల మధ్య ఆతిథ్యం వంటి అంశాలకు చోటు ఉంటుందని ఈ వ్యవహారం మరోసారి చూపించింది.

**పవన్ పర్యటన కేరళకు ఎందుకు ముఖ్యమంటే..**

ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు ఏ రాష్ట్రానికి వెళ్లినా సాధారణంగా రాజకీయ భేటీలు, ప్రకటనలు, కార్యక్రమాలే వార్తల్లో నిలుస్తాయి. కానీ పవన్ విషయంలో మాత్రం చికిత్స, ఆధ్యాత్మికత, కేరళ ఆతిథ్యం ప్రధానంగా చర్చకు వచ్చాయి. అందుకే ఈ పర్యటనను కేవలం పవన్ కల్యాణ్ వ్యక్తిగత విశ్రాంతి పర్యటనగా చూడకుండా.. కేరళ తనకు ఉన్న సంప్రదాయ బలం, వైద్య విధానం, ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మరోసారి ప్రపంచానికి చూపించుకున్న సందర్భంగా కూడా చూడొచ్చు.

మొత్తానికి.. పవన్‌కు కేరళ సీఎం చెప్పిన 'థ్యాంక్స్' వెనుక రాజకీయ సమీకరణాల కంటే మానవీయ పలకరింపు, రాష్ట్ర ఆతిథ్యానికి వచ్చిన ప్రశంస, కేరళ ఆయుర్వేదానికి లభించిన ప్రచారం అనే మూడు అంశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## ఇండియా, చైనా ఒక్కటైతే.. ప్రపంచమే దాసోహం కాదా!

ఉంటుంది. రెండు దేశాలు పరస్పర గౌరవం, సార్వభౌమత్వం, శాంతియుత సహకారాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటే ప్రాంతీయ స్థిరత్వానికి మేలు జరుగుతుంది. అంతేకాదు ప్రపంచంలోని ఇతర దేశాల మధ్య కూడా సహకారానికి కొత్త మార్గాలు తెరుచుకోవచ్చు. అందుకే మోదీ--జిన్‌పింగ్ భేటీపై ఇంతటి ఆసక్తి నెలకొంది. భారత్, చైనా పోటీ పడితే ఆసియా సమీకరణాలు మారుతాయి.. కలిసి నడిస్తే ప్రపంచ సమీకరణాలే మారే అవకాశం ఉంది. రెండు బిగ్గెస్ట్ ఏషియన్ పవర్స్ ఒకే మాటపై నిలబడే పరిస్థితి వస్తే.. ప్రపంచం ఆ స్వరాన్ని పట్టించుకోకుండా ఉండటం కష్టమే.

# దళిత యువకుడి పై దాడి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

### కులం పేరుతో దూషణలు, దాడికి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

### పానుగంటి షాలేంరాజ్



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 13)

దోర్నాల మండలం చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన దళిత యువకుడు మాకం రాజశేఖర్ పై జరిగిన దాడి, కులం పేరుతో వేధింపుల ఘటనను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తీవ్రంగా ఖండించింది. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సమితి రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి షాలేంరాజ్ డిమాండ్ చేశారు. ఈ నెల 9న రాజశేఖర్ వినుకొండ నుంచి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా, అదే గ్రామానికి చెందిన ఓ మహిళ లిఫ్ట్ అడగడంతో మానవతా దృక్పథంతో ఆమెను వాహనంపై తీసుకువచ్చినట్లు తెలిపారు. త్రిపురాంతకం వద్ద ఇనేని పెద్ద ఆంజనేయులు అనే వ్యక్తి రాజశేఖర్ వాహనాన్ని అడ్డగించి, కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడంతో పాటు ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేసినట్లు ఆరోపించారు. అంతటితో ఆగకుండా 11న ఫోన్ ద్వారా, 12న ఇనేని ఆంజనేయులు, వడ్డెల్లి రాజాకృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు రాజశేఖర్ ఇంటికి వెళ్లి తలుపులు తన్ని, కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషిస్తూ ప్రాణహాని బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. "దళితుడు ద్విచక్ర వాహనం నడపకూడదా? మానవత్వంతో ఒక మహిళకు లిఫ్ట్ ఇవ్వకూడదా?" అని షాలేంరాజ్ ప్రశ్నించారు. ఈ ఘటన రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వ హక్కులకు విరుద్ధమని అన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుడు మాకం రాజశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించి, చట్ట ప్రకారం తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఈ ఘటనపై సంబంధిత రాజకీయ నాయకులు నైతిక బాధ్యత వహించాలని షాలేంరాజ్ డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, దళిత సంఘాలు పోరాటం కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే దోర్నాల పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగా ప్రసాద్, నేదరపల్లి జయరాజ్, దారివేముల రమేష్, రెడ్డపోగు చిన్న గురవయ్య, ఆదిమూలపు లూక, యేసమ్మ, కువ్వారపు రాజు, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 13)

గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా ఉలవపాడు టౌన్ బాప్టిస్ట్ చర్చ్ మొదటి సర్వీస్ వారు ఆదివారం చర్చ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నానమ్మ, తాతయ్యలు నలుగురిని చర్చ్ పాస్టర్ జేమ్స్ ఆధ్వర్యంలో జయమ్మ, నాగేంద్రమ్మ, సుబ్బరామయ్య, కరుణమ్మ, యేసోబులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ బాప్టిస్ట్ చర్చ్ మొదటి సర్వీస్ పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్యుల అంకితభావానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 13)

పండుగను పక్కనపెట్టి.. ప్రజల ఆరోగ్యమే పరమావధిగా 150 ఏళ్ల ఒంగోలు మున్సిపల్ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న 150 మెగా వైద్య శిబిరాల్లో భాగస్వాములైన వైద్యుల అంకితభావానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం పండుగ అయినప్పటికీ వైద్య సేవల కోసం సమయం కేటాయించి, ప్రజలకు అండగా నిలిచిన వైద్యుల సేవా స్ఫూర్తిని ఎమ్మెల్యే దామచర్ల ప్రత్యేకంగా అభినందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఏకంగా 150 మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యం కోసం అంకితభావంతో ముందుకు వచ్చి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రతి ఒక్క వైద్యుడికి దామచర్ల జనార్దన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. 150 ఏళ్ల ఒంగోలు చరిత్రలో 150 వైద్య శిబిరాలు, వేలాది మంది ప్రజలకు వైద్య సేవలు అందించడం ఒక గొప్ప కార్యక్రమమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు భవిష్యత్తులోనూ ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని వైద్యులను దామచర్ల కోరారు. ప్రజల ఆరోగ్యం కోసం వైద్యులు చూపుతున్న సేవా స్ఫూర్తికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కెవి జగన్ బాబు ఆధ్వర్యంలో వినాయకమట్టి విగ్రహాల పంపిణీ






(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 13)

తర్లుపాడు లోని స్థానికబస్టాండ్ సెంటర్లో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కేవీ జగన్ బాబు ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాలను గ్రామస్తులకు సుమారు 100 మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం మనబాధ్యత అన్నారు. కనుక ఏటా జరగబోయే గణేష్ ఉత్సవాల్లో మట్టి వినాయకుని పూజించుకోవడం మన సాంప్రదాయమన్నారు. దీంతో పరిసరాలతో పాటు మన ఆరోగ్యం కూడా శ్రేయస్కరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోగిపర్తి మల్లికార్జునరావు, వాగిచర్ల మురళి, జవ్వాజి జనార్దన్‌రావు, అన్నా రమణ, చెక్క చిన్న కిషోర్, వి మహానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
14.09.26 సోమవారం


## ఆర్యవైశ్య సంఘం పొదిలి పట్టణ అధ్యక్షుడిగా
# వైసీపీ నాయకుడు భూమా రమేష్ నియామకం



**80 శాతం ఓట్లు టిడిపికి దక్కినా**
**పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడి రేసులో టిడిపి నేతలు కరువు**
**కార్యదర్శిగా బిజెపి నాయకుడు పందిటి మురళి,**
**కోశాధికారిగా సామి వెంకట సుబ్రహ్మణ్యం నియామకం**

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 13)**

దాదాపు 11 సంవత్సరాలుగా పొదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా గునుపూడి చెంచు సుబ్బారావు (జిసి) వ్యవహరించారు. గత కొద్ది నెలల క్రితం ఆయన ఇన్ని సంవత్సరాల పాటు అధ్యక్షుడిగా వ్యవహరించడాన్ని పలువురు వ్యతిరేకించారు. అమ్మవారిశాల రెన్నోవేషన్ క్రమంలో భారీగా అక్రమాలు జరిగాయని, అవినీతి జరిగిందని పెద్ద ఎత్తున వివాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఎన్నికలకు వెళ్ళారు. అయితే ఈ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ఎన్నో అనూహ్య మలుపుల అనంతరం వైసీపీ ఆర్యవైశ్య నాయకుడు భూమా రమేష్ ఆ స్థానాన్ని ఎటువంటి పోటీ లేకుండా దక్కించుకున్నారు. వాస్తవానికి అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి సంబంధించిన నాయకులే అత్యధికంగా కుల సంఘాల్లో కీలక స్థానాల్లో నిలవడం ఆనవాయితీగా వస్తుందనేది సత్యం. కాని తొలి సారిగా పొదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో అందుకు పూర్తి విరుద్ధంగా ఎన్నిక జరిగింది. మొన్నటి ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీకి 80 శాతంకి పైగా ఆర్యవైశ్యులు అన్నా రాంబాబును కాదని కందుల నారాయణరెడ్డికి ఓట్లు వేసి మంచి మెజార్టీతో గెలిపించారని గత కొద్ది కాలంగా టిడిపి నాయకులు చెబుతూనే ఉన్నారు. అయితే 80 శాతం మంది ఆర్యవైశ్యులు టిడిపికి అనుకూలంగా ఉన్నప్పుడు పొదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడి రేసులో ఒక్కరంటే ఒక్క టిడిపి ఆర్యవైశ్య నాయకుడు కూడా పోటీలో




లేరంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ ఎన్నిక తర్వాత వైసీపీ పార్టీలో మంచి జోష్ వచ్చిందని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. మరి అధికార పార్టీ ఈ ఎన్నిక విషయంలో ఎందుకు మౌనంగా ఉందో అర్థం కాక టిడిపి ఆర్యవైశ్యులు అయోమయంలో ఉన్నారు.

### నూతన కమిటీ కి అభినందనలు....

పొదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం స్థానిక అమ్మవారిశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా భూమా రమేష్, కార్యదర్శిగా పందిటి మురళి, కోశాధికారిగా





సామి వెంకట సుబ్రహ్మణ్యంలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు..వీరందరికి పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు
### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 13)**



విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కృపతో జిల్లాలోని ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, మన జిల్లా సస్యశ్యామలం కావాలని, అన్ని రంగాల్లోనూ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని గణనాథుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

**మట్టి వినాయకులనే పూజిద్దాం**
**పర్యావరణాన్ని కాపాడుకుందాం**

పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రజలంతా ▶4లో

## క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి సమస్యల స్థితిగతులను తెలుసుకోండి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను , సమస్యలు పరిష్కారం పై స్పందనను క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి సమస్యలు స్థితిగతులను తెలుసుకోవచ్చని కలెక్టర్ కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. అందుకు సంబంధించిన క్యూ ఆర్ కోడ్‌ను అన్ని ప్రభుత్వ శాఖల వద్ద అతికించాలని అధికారులను ఆదేశించింది.

## అసత్య ప్రచారం పై పోలీసులకు ఫిర్యాదు చేసిన వాసవి కాంప్లెక్స్ అధ్యక్షుడు యక్కలి శేషగిరిరావు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 13)**

పట్టణంలో ఓ ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్తిగా వివాదాలకు దూరంగా ఉండే వైసీపీ నాయకులు యక్కలి శేషగిరిరావు పట్టణంలోని శ్రీ వాసవి కాంప్లెక్స్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అయితే శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వాసవి కాంప్లెక్స్ అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారిందని అధ్యక్షుడు యక్కలి శేషగిరి చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని, దీంతో పాటు పలు విషయాలను తెలియజేస్తూ ఎటువంటి పేర్లు లేకుండా ఓ కరపత్రాన్ని పట్టణంలోని ప్రధాన వీధులతో పాటు పలు వీధుల్లో ఆ కరపత్రాలను రోడ్ల పై వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న అధ్యక్షులు యక్కలి శేషగిరిరావు కమిటీ సభ్యులతో కలిసి తన పై జరుగుతున్న అసత్య ప్రచారం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం రాజేష్ కుమార్‌ను కలసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా తన పై అసత్య ప్రచారంతో కూడిన కరపత్రాలను విడుదల చేశారని, ఈ సంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శేషగిరిరావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఆయన ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి షాపింగ్ కాంప్లెక్స్ కమిటీ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.






## సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 13)**

జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సెప్టెంబర్ 14వ తేదీ సోమవారం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీ సోమవారం వినాయకచవితి పండుగ సందర్భంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆధ్వర్యంలో నగరంలో 150 మెడికల్ క్యాంపులు
### మెడికల్ క్యాంపులను సందర్శించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు
### మెడికల్ క్యాంపులకు విశేష స్పందన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)**

ఒంగోలు నగరపాలక సంస్థకు 150 ఏళ్ల చరిత్ర.. ప్రజల ఆరోగ్యానికి మరో కొత్త బాట..."ఆరోగ్య ఒంగోలు-ఆనంద ఒంగోలు" పేరుతో నగరంలోని 150 ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు తెలిపారు. నగరంలోని ఇస్లాంపేట, గద్దలగుంట, మండవ వారి పాలెం, రాజీవ్ గృహకల్ప, (తరువాయి 4లో...)

## దీపావళికి టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందిస్తా
### కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 13)**

ఈ ఏడాది దీపావళికి బి బ్లాక్ కి సంభందించిన గృహ సముదాయాలను లబ్ది దారులకు అందిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం కనిగిరి మండలం చాకిరాల వద్ద గల టిడ్కో గృహాల



# ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో నగరంలో 150 మెడికల్ క్యాంపులు





అలాగే ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభించి మాట్లాడారు. నగరపాలక సంస్థ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, పేదలకు మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు కూడా అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఈ వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. అభివృద్ధితో పాటు ప్రజారోగ్యానికి ప్రాధాన్యత, పేదల ఆరోగ్యానికి భరోసా అనే లక్ష్యంతో వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ రాచగొర్ల వెంకట్రావు, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, డాక్టర్ నామినేని కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటకృష్ణయ్య, బండారు మదన్, ఉపాస్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ యామిని, డివిజన్‌ల నాయకులు షేక్ అల్లాబక్షి, బాబా, మోహన్‌రావు, బొడ్డపాటి వెంకట్, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, లింగంగుంట సొసైటీ చైర్మన్ నల్లమోతు బాలగంగాధర్, గండపనేని శ్రీనివాసులు, మారేళ్ల శ్రీధర్, నిడమానూరు రమేష్, సూపర్ మార్కెట్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, గుంటూరు రాంబాబు, పప్పు శ్రీనివాసరావు, స్థానిక టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





# దీపావళికి టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందిస్తా



సముదాయం వద్ద లబ్ధిదారులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి టిడ్కో ఇళ్లను పూర్తి చేయలేదనీ ఆయన అన్నారు. గత టీడీపీ హయాంలోనే 80 శాతం టిడ్కో ఇళ్ల పనులు పూర్తయ్యాయని మిగిలిన 20 శాతం పనులు కూడా టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పూర్తి చేసి లబ్ధీ దారులకు అందించే ఘనత కూటమి ప్రభుత్వంది అని ఆయన అన్నారు. మిగిలిన పనులు, మౌలిక వసతులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ దీపావళికి మొదటి విడతగా అందించి లబ్ధీ దారుల కుటుంబాల్లో వెలుగు చూడాలని ఆయన అన్నారు. సంక్రాంతి లోపు మరో రెండు విడతల్లో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, టిడ్కో గృహాలు ఇంజనీర్, మండల పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్, హనుమంతునిపాడు టీడీపీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, దాసరి బాబ్జి, ఇతర నేతలు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే పూజించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రసాయన రంగులతో తయారుచేసిన విగ్రహాల వల్ల నీరు, పర్యావరణం కలుషితమవుతాయని, కావున ప్రతి ఒక్కరూ ప్రకృతి శ్రేయస్సును కాపాడేలా రసాయన రహిత మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, శాంతియుత ప్రశాంత వాతావరణంలో, పరస్పర సోదరభావంతో జరుపుకోవాలని కలెక్టర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మట్టిగణపతి - మహాగణపతి

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 13)**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉలవపాడు శ్రీ సాయి హై స్కూల్ ఆధ్వర్యంలో పర్యావరణ హితమైన మట్టి వినాయక బొమ్మలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. చేసేది మట్టితో, అలంకరించేది ఆకులతో, పూజించేది పూలతో, నిమజ్జనం చేసేది నీటితో. పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులు, గ్రామ ప్రజలు, మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పండుగను జరుపుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరింది. విద్యార్థులు, తల్లిదండ్రులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.




# డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల, కుటుంబ సభ్యులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)**

పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి.. ప్రకృతిని పరిరక్షించాలనే లక్ష్యంతో డిజెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 4 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ రహిత మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించేలా ఒంగోలు నగరంలో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లోని రత్నమహల్ థియేటర్ వద్ద, అలాగే ఆర్టీసీ బస్టాండ్ సిగ్నల్స్ వద్ద ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఆయన సతీమణి నాగసత్యలత, కుమార్తెలు అనీషా లక్ష్మీ, తనూజ లక్ష్మీ ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలతో పాటు వ్రతకథ పుస్తకాలను కూడా ఉచితంగా అందజేశారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు బదులుగా మట్టి ప్రతిమలను ఉపయోగించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని ఎమ్మెల్యే దామచర్ల తెలిపారు.

భక్తి, సంప్రదాయం, పర్యావరణ పరిరక్షణ ఈ మూడింటినీ కలిపేలా మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించి కాలుష్య నియంత్రణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

"భక్తితో పూజిద్దాం.. మట్టితో ప్రకృతిని కాపాడుదాం" అనే సందేశంతో డిజెఆర్ ట్రస్టు చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షుడు బెజవాడ ఆంజనేయులు, 21వ డివిజన్ అధ్యక్షుడు గొల్లపూడి బాబూరావు, చింతపల్లి గోపి, బెజవాడ మురళీకృష్ణ, పోనుగుపాటి అమర్‌నాథ్, మంజు, గుంటూరి రాంబాబు, పులివర్తి అజయ్ బాబు, నగరకంటి ప్రసాద్, పసుపులేటి శ్రీనివాసరావు, రామలక్ష్మి, బెజవాడ గీతిక, మన్నం శ్రీనివాసరావు, చావలి గోపి, తదితరులు పాల్గొన్నారు.






# విఘ్నేశ్వరుని భక్తి, శ్రద్ధలతో పూజిద్దాం

### నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటిద్దాం

### నియోజకవర్గ మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

### మైదుకూరు సిఐ కె రమణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 13) పట్టణ, మండల ప్రజలందరికీ మైదుకూరు సిఐ కె రమణారెడ్డి వినాయక చవితి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు సంతోషంగా, ఆరోగ్యంగా, ఐక్యతతో ఈ పండుగను జరుపుకోవాలని, విఘ్నాలను తొలగించి సకల శుభాలను ప్రసాదించే ఆ విఘ్నేశ్వర స్వామి కృపా కటాక్షాలు మైదుకూరు నియోజకవర్గ ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. డీజే లు పరిమిత శబ్దాలతో, పోలీస్ శాఖ నిబంధనలను పాటిస్తూ ఈ పండుగను మరింత శోభాయమానంగా జరుపుకోవాలని ఆయన కోరారు. అలాగే మీ భద్రతే–మా ప్రాధాన్యం అంటూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అనవసరంగా రోడ్ల పై తిరగకుండా అధిక శబ్దాలతో డీజే, సౌండ్‌లతో ఇతరులకు హాని కలిగించకుండా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి ప్రశాంతమైన వాతావరణంలో ఈ వేడుకలను జరుపుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు..

# నేడు పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు ఉండవు

### జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టంబర్ 13)

వినాయక చవితి పండుగ సందర్భంగా ఈనెల 14న సోమవారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడవని జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్, మండల రెవెన్యూ కార్యాలయాలతో పాటు జిల్లా కలెక్టరేట్‌లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు ఉండవని పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి, అర్జీలు సమర్పించేందుకు సోమవారం కలెక్టరేట్‌కు రావద్దని జిల్లా రెవెన్యూ అధికారి సూచించారు.

# కొడుకుకు న్యాయం కోసం పోరాడిన తల్లి మృతి

### కనిగిరి ఘటన పై కంభం ముస్లిం యూత్ కమిటీ నిరసన





(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 13)

కనిగిరిలో తన కొడుకుకు న్యాయం జరగాలంటూ నెలల తరబడి పోరాడిన మౌలాబి తల్లి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కంబం ముస్లిం యూత్ కమిటీ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశం అనంతరం కంభం ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఐదు నిమిషాల నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కంభం ఆర్టీసీ బస్టాండ్‌లో నిరసన బ్యానర్లను ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలబడాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. న్యాయం కోసం తమ గొంతు ఎప్పటికీ వినిపిస్తామని స్పష్టం చేశారు. "బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఐక్యంగా పోరాడతాం.. న్యాయం కోసం మన గొంతు ఒక్కటవ్వాలి" అని కంభం ముస్లిం యూత్ కమిటీ పేర్కొంది.

# ఫార్మా రంగంలో సాంకేతిక విప్లవాన్ని చాటిచెప్పిన అనలిటికా ల్యాబ్ ఇండియా ఎక్స్‌పో

## యాగంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 13)

హైదరాబాద్ హైటెక్స్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనలిటికా ల్యాబ్ ఇండియా ఎక్స్‌పోను పల్నాడు జిల్లా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఫార్మాస్యూటికల్ రంగంలో అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన ప్రయోగశాల పరికరాలు, వాటి పనితీరును ఆయన ఆసక్తిగా పరిశీలించారు. ఫార్మా రంగానికి చెందిన ప్రముఖ కంపెనీల ప్రతినిధులను కలిసి నూతన పరికరాల వినియోగం, పరిశోధనలు, నాణ్యతా ప్రమాణాలు, ల్యాబొరేటరీల్లో సాంకేతికత వినియోగంపై వివరంగా చర్చించారు. ఎక్స్‌పోలో యూఎస్ఎస్ ఫార్మా అనలిటిక్స్ ప్రతినిధి వంగేపరపు క్రాంతికుమార్, భాగ్యలక్ష్మి ఎలక్ట్రోలాబ్ ప్రతినిధి మధు, ల్యాబ్ ఇండియా ప్రతినిధి కిషోర్, గ్లాస్కో ప్రతినిధి రామ్ నరేష్, తదితరుల స్టాళ్లను యాగంటి మల్లికార్జునరావు ప్రత్యేకంగా సందర్శించి, ఆయా సంస్థల అధునాతన పరికరాల పనితీరు, సాంకేతికత పై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ మాచర్లకు పరిశ్రమలు తీసుకురావడానికి, యువత భవిష్యత్ బంగారు బాటలు వేసేందుకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. ఫార్మాస్యూటికల్ పరిశ్రమల అభివృద్ధికి, పరిశోధనల్లో కచ్చితత్వానికి, నాణ్యమైన ఫలితాల సాధనకు అత్యాధునిక ల్యాబ్ పరికరాలు ఎంతో కీలకమన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఫార్మా రంగంలో వస్తున్న మార్పులను అనలిటికా ల్యాబ్ ఇండియా ఎక్స్‌పో స్పష్టంగా ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత వేగంగా దూసుకెళ్లాలంటే పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని యాగంటి అన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చొరవతో టెక్స్టైల్ పరిశ్రమ కోసం ఇప్పటికే దాదాపు 500 ఎకరాల భూమిని కేటాయించే దిశగా చర్యలు చేపట్టడం నియోజకవర్గ అభివృద్ధిలో కీలక ముందడుగని తెలిపారు. టెక్స్టైల్ పరిశ్రమతో పాటు ఫార్మా, అనుబంధ పరిశ్రమలు, ల్యాబొరేటరీలు, ఇతర పారిశ్రామిక సంస్థలు మాచర్ల పరిసర ప్రాంతాల్లో స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు




రావాలని యాగంటి మల్లికార్జునరావు కోరారు. పరిశ్రమలు వస్తే స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు. మాచర్ల యువత బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారని ఫార్మా రంగ ప్రతినిధులకు తెలిపారు. మాచర్ల అభివృద్ధికి ఇప్పుడు సరైన సమయం వచ్చింది. పరిశ్రమలు వస్తే పెట్టుబడులు వస్తాయి, పెట్టుబడులు వస్తే ఉద్యోగాలు వస్తాయి. ఉద్యోగాలు వస్తే మాచర్ల యువత భవిష్యత్తు మారుతుంది. మాచర్లను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించడమే మా లక్ష్యం అని యాగంటి పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధి, ఆధునిక సాంకేతికత, యువతకు ఉద్యోగ అవకాశాలు, ఈ మూడు అంశాలను సమన్వయం చేసుకుంటే మాచర్లను రాబోయే రోజుల్లో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దవచ్చని, అందుకు ముఖ్య కారకులైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని, త్వరలోనే పరిశ్రమలు వచ్చి మాచర్ల ప్రాంతం పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతుందని ఆశాజనకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెటిరో జీఎం కెమికల్ హరినాథరెడ్డి, వంగేపరపు కోటేశ్వరరావు, మస్తాన్, శివ, చేకూరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై పోరాటాలు ఉధృతం చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ వీ కొండారెడ్డి






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టంబర్ 13)

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ వీ కొండారెడ్డి, యం రమేష్‌లు పిలుపు నిచ్చారు. రెండు రోజుల పాటు సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు ఉలవపాడులోని వరిగచేను సంఘంలో జరిగాయి. క్లాసులకు పార్టీ నాయకులు దువ్వూరి జాన్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. వర్తమాన రాజకీయ పరిస్థితులు –సిపిఎం వైఖరి పై సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ వీ కొండారెడ్డి, పార్టీ సభ్యులు, శాఖలు, ప్రజా సంఘాల పని విధానం పై ఎం రమేష్‌లు బోధించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో పాటు మతోన్మాదాన్ని, కార్పొరేటీకరణను పెంచి పోషిస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని విస్మరించి మనువాదాన్ని తీసుకొచ్చారన్నారు. భూమి, నీరు, ఖనిజాలు, వంటి సహజ వనరులను విదేశీ కార్పొరేటు సంస్థలకు అప్పచెబుతున్నారని పేర్కొన్నారు. ఉన్న చట్టాలను మార్చి సరళతరం చేసి పోరాడి వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు అన్నారు. ఫలితంగా కార్మికులకు నిజ వేతనాలు పడిపోయాయని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందని, కూలీలకు ఉపాధిని దూరం చేసే విధానాలను అవలంబిస్తున్నారని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలకు ఉద్యమాలను చేయాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ తరగతుల సందర్భంగా ఉలవపాడు ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధమైన కృషి చేస్తామని సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ తెలిపారు. ఈ క్లాసులలో ప్రాంతీయ కమిటీ సభ్యులు ఎస్‌డి గౌస్ బాషా, ఎస్‌డి జహీర్, కే శేషమ్మ, మల్లవరపు లలితమ్మ, చిలకా శ్రీనివాసులు, పీ మస్తాన్ బి, గొల్లపోతు శివకుమార్, దార్ల మాల్యాద్రి, దగ్గుబాటి మాలకొండయ్య, గీత, కోటేశ్వరితో పాటు ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాల్లోని అన్ని శాఖల నుండి పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# సకల శుభాలకు అధిపతి గణపతి

### చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 13)

సకల శుభాలకు అధిపతి గణపతి అని చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద పేర్కొన్నారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం గోశాల భవనంలో ఆదివారం ఏర్పాటైన శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో స్వామి సత్యాత్మానంద పాల్గొని విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలను నేర్పించడంతో పాటు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణనాథుని స్తోత్రాన్ని కూడా పఠింప చేశారు. భగవద్గీత భక్తి యోగం పై త్వరలో జరుగనున్న పోటీలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. విద్యార్థులు చిట్టి పొట్టి కథలతో ఆకట్టుకున్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు.

# బద్వేల్‌లో బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

## పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత
## మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 13)

ప్రకృతి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో, బొమ్మన సుబ్బరాయుడు పర్యవేక్షణలో బద్వేల్‌లోని అన్న క్యాంటీన్ వద్ద మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రకృతిని రక్షిద్దాం అనే ఉద్దేశంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప కలెక్టరేట్ ఏవో నాగేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ లక్ష్మణ్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీరు, గాలి కాలుష్యానికి గురై పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే గణేష్ చవితి పండగను పర్యావరణానికి హాని కలగకుండా, భక్తిశ్రద్ధలతో మట్టి వినాయక విగ్రహాలనే పూజించి నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

15 సంవత్సరాలగా బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహాలు సరఫరా వినాయక చవితి పురస్కరించుకొని గత 15 సంవత్సరాలుగా బొమ్మన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ బొమ్మన సుబ్బరాయుడు, బీజేవైఎం అధ్యక్షులు బొమ్మన విజయ్ బొమ్మన ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహాలు ప్రజలకు ఉచితంగా సరఫరా చేయడం సంతోషకరమని ఏపీయూజే డబ్ల్యుజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్ బొమ్మన ఫౌండేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వినాయక చవితి పండగ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని వారు పలువురికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుని ఆశీర్వాదాలు బొమ్మన సుబ్బరాయుడు కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రమణ చారి, జిల్లా కిసాన్ మోర్చా నాయకుడు పల్లమశెట్టి పందారి, పోరుమామిళ్ల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర, బద్వేల్ టౌన్ అధ్యక్షుడు దరిశెట్టి వెంకటసుబ్బయ్య, ఆవులేటి శేఖర్ కొణిజేటి చంద్రశేఖర్, జి సత్యం, బొమ్మన రాము మరియు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# నందలూరులో భారీ అగ్ని ప్రమాదం

## అగ్ని ప్రమాదం జరిగిన కుటుంబాన్ని పరామర్శించిన కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 13)

కడప జిల్లా నందలూరు నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ ఆరవపల్లె రైల్వే గేట్ వద్ద గత మూడు రోజుల క్రితం శుక్రవారం గెలివి నాగేంద్ర శ్రీమతి విజయలక్ష్మిల విజయలక్ష్మి ఫ్యాన్సీ స్టోర్‌లో తెల్లవారుజామున 4 గంటలకు జరిగిన ఘోర అగ్నిప్రమాదం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. షార్ట్ సర్క్యూట్ రూపంలో వచ్చిన ముప్పు క్షణాల్లో ఆ షాప్‌లోని యావత్తు సామాగ్రిని, కష్టపడి సంపాదించుకున్న సర్వస్వాన్ని అగ్నికి ఆహుతి చేసింది. రూ.50 లక్షలకు పైగా నష్టం వాటిల్లడంతో పాటు, ఆ భవనం కూడా పూర్తిగా దెబ్బతిని నెర్రెలు బారింది. ఫైరింజన్ అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపు చేసినా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఒక కుటుంబం జీవితాంతం కష్టపడి కూడబెట్టుకున్న ఆస్తి క్షణాల్లో బూడిదైపోవడం ఎంతో బాధాకరం. నందలూరు అమ్మవారి శాల సభ అధ్యక్షులు నరసింహ జిల్లా కమిటీ తెలిపిన సమాచారం మేరకు అగ్ని ప్రమాదంలో భారీ స్థాయిలో నష్టం వాటిల్లిన ఈ కష్టకాలంలో బాధితులను ఆదుకోవడానికి కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు యశీబలూరి నరసింహస్వామి, మండల సంఘం కమిటీ సభ్యులతో కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్షమయ్య, మరియు పెద్దల దృష్టికి తీసుకెళ్లి ఆ కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అగ్ని ప్రమాదంలో పూర్తిస్థాయిలో నష్టపోయిన ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆదుకోవాలని జిల్లా కమిటీ కోరారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల సంఘం అధ్యక్షులు చలపాటి నరసింహులు, యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లంకొండు చంద్రశేఖర్, మీడియా కమిటీ వైస్ చైర్మన్ మాకం వెంకట కుమార్, మహిళా మండలి జిల్లా ఉపాధ్యక్షురాలు చలపాటి మాదవి, పలువురు పాల్గొన్నారు.





# గణేష్ యూత్ ఫోర్స్ కి సూర్య శ్రీ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)

ఒంగోలులోని కేశవ స్వామి పేట రామ మందిరం దగ్గర బాల గణేష్ యూత్ ఫోర్స్ వినాయక చవితి సందర్భంగా వినాయక స్వామి బొమ్మ ఏర్పాటు చేయటానికి సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాషని సంప్రదించారు. స్పందించిన సర్దార్ ప్రవాస భారతీయుడు రవి అంగుళ్ల సహకారంతో ఆదివారం కొత్తపట్నం బస్టాండ్ దగ్గరకి స్వయంగా వెళ్లి అప్పటికప్పుడు రూ.15 వేలు విలువైన వినాయక స్వామి బొమ్మ కొనుగోలు చేసే వారికి ట్రస్టు తరపున అందజేశారు. అంతే కాకుండా తొమ్మిది రోజులు ముగిసే ముందు వినాయక స్వామి బొమ్మ దగ్గర కేశవ స్వామి పేటలో అన్నదానం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నాగరాజు, శ్రీకాంత్, జగదీష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# టాయ్ మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 13)

ఒంగోలు నగరంలోని 23వ డివిజన్ బాపూజీ కాంప్లెక్స్ ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన టాయ్ మాల్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్ నిర్వాహకులు చీదెళ్ల సాంబశివరావు (చిన్న), చీదెళ్ల రోహిత్ ఎమ్మెల్యేకు స్వాగతం పలికి, టాయ్ మాల్ ఏర్పాటు వివరాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాల్‌ను పరిశీలించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు అవసరమైన వివిధ రకాల బొమ్మలు ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో నూతనంగా అడుగుపెట్టిన నిర్వాహకులు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండారు మదన్, సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, ఆర్ల వెంకటరత్నం, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఫైనల్ పోలింగ్ స్టేషన్ జాబితా ప్రచురణ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టంబర్ 13)

పట్టణంలో 32 వార్డులకు సంబంధించి 42 పోలింగ్ స్టేషన్లు ఖరారు చేసినట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. ఆదివారం పురపాలక సంఘం కార్యాలయంలో ఫైనల్ పోలింగ్ స్టేషన్ జాబితా ప్రచురించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో వచ్చిన అభ్యంతరాలను బూత్ లెవెల్ ఆఫీసర్ లతో క్షేత్రస్థాయిలో పరిశీలించి గౌరవ జిల్లా కలెక్టర్ వారి అనుమతితో ఫైనల్ పోలింగ్ స్టేషన్ల జాబితా తయారు చేశారని తెలిపారు. ప్రజల పరిశీలన నిమిత్తం ఫైనల్ పోలింగ్ స్టేషన్ల జాబితాలను పురపాలసంఘం కార్యాలయం, పట్టణంలోని వేర్వేరు ప్రభుత్వ కార్యాలయములలో నోటీసు బోర్డులపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ పూర్ణిమ, ఆర్ఐ వెంకటేష్, టీపిబిఓ కృష్ణ, మునిసిపల్ ప్లానింగ్ సెక్రటరీలు పవన్, చెన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే రెండు నిండు ప్రాణాలు పోయాయి

## సీపీఐ రాష్ట్ర నేత సయ్యద్ యాసీన్ ధ్వజం

**కోచింగ్ సెంటర్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి**
**మైనార్టీల పట్ల కూటమి సర్కార్కు చిన్నచూపు తగదు**
**తౌషిక్ కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి**
**సయ్యద్ యాసీన్ డిమాండ్**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 13)**
ప్రభుత్వ, అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం, అలసత్వం వల్లే కుమారుడు, తల్లి రెండు నిండు ప్రాణాలు ఆశువులు బాశాయని, విద్యార్థి సయ్యద్ తౌషిక్, తల్లి మౌలాబి మరణం ముమ్మాటికి ప్రభుత్వ హత్యే నని, మౌలాబి మృతికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు సయ్యద్ యాసీన్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తన బిడ్డ మృతి పై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని తల్లి మౌలాలి సుమారు 7 నెలలుగా పోరాటం చేస్తోందని, కొద్ది రోజులగా సింగరాయకొండ నవోదయ కోచింగ్ సెంటర్ వద్ద నిరసన, ఆంధోళన చేస్తోందన్నారు. తన కుమారుని మృతి కారణమైన కోచింగ్ సెంటర్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని, కనీస అనుమతులు లేవని ఆ తల్లి ఆంధోళనకు దిగింది. వారి పై విచారణలు చేపట్టి చర్యలు తీసుకోవాలని, తన కుమారుడి మృతికి న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. అయినా ప్రభుత్వం,అధికారుల్లో కనీస చలనం లేదు, చీమకుట్టినట్టు లేదు. పైగా కోచింగ్ సెంటర్ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించింది. శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న మౌలాబి పట్ల బెదిరింపు ధోరణిగా కోచింగ్ సెంటర్ యాజమాన్యం వ్యవహరించింది. విద్యాశాఖ పూర్తిగా మౌనం వ్రతం పాటించిందని విమర్శించారు. ప్రభుత్వ, అధికారుల, పాలకుల తీరును చూసి కనీస కరుణ, జాలీ చూపని వ్యవస్థల తీరుకు తీవ్ర మనస్థాపం, మనోవేదన చెందిన విద్యార్థి తౌషిక్ తల్లి మౌలాబి మరణించిందని సయ్యద్ యాసీన్ ఆవేదన వ్యక్తం చేశారు.

**మైనార్టీల పట్ల కూటమి సర్కార్కు చిన్న చూపు తగదులి**
**విద్యాశాఖ మంత్రి ఎందుకు మౌనం దాల్చుతున్నారు**

కూటమి సర్కార్ మైనార్టీల పట్ల చిన్న చూపుచూస్తోంది. ఇటీవల ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మైనార్టీ విద్యార్థుల పట్ల జరిగిన ఘటనలే నిదర్శనం. కనిగిరికి చెందిన సయ్యద్ మౌలాబి తన కుమారుడితౌషిక్ మృతికి వాస్తవ విచారణ జరిపి నిజం తేల్చాలని పలు మార్లు అధికారులను ఆశ్రయించింది. అయినా కనీస చర్యలు లేక పోవడంతో గత 15 రోజులగా సింగరాయకొండలోని శ్రీ



నవోదయ కోచింగ్ సెంటర్ వద్ద ఆంధోళనకు దిగింది. స్వయాన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ఇలాఖాలో.. ఒక మైనార్టీ కుటుంబానికి చెందిన మౌలాబి తన బిడ్డ మృతికి న్యాయం చేయాలని పోరాటం చేస్తుంటే.. కనీసం పట్టించుకోలేదని తీవ్రంగా విమర్శించారు. రాజకీయ అండతో, అర్థిక, అంగ బలంతో కేసును తప్పుదారి పట్టిస్తున్నారని, తన కుమారుడు తౌషిక్ మృతికి న్యాయం చేయాలని, దోషులను శిక్షించాలని ముస్లిం మైనార్టీ విద్యార్థి తౌషిక్ తల్లి, మృతురాలు మౌలాబి సుమారు 7 నెలల నుంచి పోరాటం చేస్తున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోక పోవడాన్ని తీవ్రంగా మండిపడ్డారు. ఇటీవల కనిగిరిలో విద్యార్థి తౌషిక్ మృతికి కారకులైన వారి పై తక్షణం చర్యలు తీసుకోవాలని, నిజాయితిగా, సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని వామపక్షపార్టీ, సీపీఐ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అయినా ప్రభుత్వం, అధికారులు, మొద్దు నిద్రపాటిస్తూ, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లే మౌలాబి గత 15 రోజులుగా న్యాయపోరాటంను చేయడం జరిగిందని తెలిపారు. నిరాశ, నిస్పృహలకు గురై న్యాయం జరగలేదనే మనో వేదనతోనే మౌలాబి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ముస్లిం మైనార్టీ కుటుంబ పట్ల కూటమి నేతలు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఎండగట్టారు. పేద ముస్లిం కుటుంబానికి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు.

ఇది ప్రభుత్వ నీతిమాలిన చర్య అనీ, తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. తౌషిక్ కుటుంబానికి న్యాయం చేయాలని, తల్లి, కుమారుల మృతికి కారణమైన కోచింగ్ సెంటర్ యాజమాన్యం, అధికారుల పై తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నేత సయ్యద్ యాసీన్ డిమాండ్ చేశారు.

---

## నియోజకవర్గ ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 13)**
హిందూ సంప్రదాయంలో ఏ శుభకార్యం ప్రారంభించాలన్నా... తొలిపూజ చేసేది ఆ విఘ్నేశ్వరుడికే. అందరి జీవితాల్లో, కష్టాలనే విఘ్నాలను తొలగించి సరికొత్త విజయాలకు నాంది పలికే గణేశుడి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంతోషాలతో, ఐకమత్యంతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నియోజకవర్గంలోని ప్రతి ఇల్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో శోభిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులకు మేలు జరిగేలా బొజ్జ గణపయ్య ఆశీర్వాదాలు అందించాలని కోరుకుంటానని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలి

### ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్)



**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టెంబర్ 13)**
మద్దిపాడు మండల టీడీపీ సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్) సంత నూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ప్రకాశం జిల్లా ప్రజలకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని కోరుకున్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని పిఎస్ఆర్ సూచించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

### బుర్రా మధుసూదన్ యాదవ్



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 13)**
అత్యంత పవిత్రమైన బుద్ధికి, జ్ఞానానికి ప్రతీకైన, విఘ్నాలను తొలగించే, విఘ్నేశ్వరుడైన వినాయక శ్రీ గణాధిపతిని భక్తి శ్రద్దలతో పూజించి శివపుత్రుని కృపా, కటాక్షాలకు పాత్రులు కావాలని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికి మాజీ ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ బోర్డు మెంబర్, కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వినాయక చవితి శుభాకాంక్షలను తెలియజేశారు.
నియోజకవర్గంలోని రైతులు, కూలీలు, కార్మికులు ఏ పని అయినా మొదలు పెట్టు. ముందుగా వినాయకుడికి ప్రథమ పూజ చేసి విఘ్నేశ్వరుని దీవెనలు పొందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించి పకృతిని పరిరక్షించాలని కోరారు.
వినాయక చవితినాడు భగవంతునికి ఇష్టమైన కుడుములు, ఉండ్రాలు, లడ్డులు, మోదకాలను నైవేద్యంగా సమర్పించి సంప్రదాయ బద్ధకంగా మంచి నీటిలో భక్తి శ్రద్దలతో నిమజ్జనం చేయాలని సూచించారు.

---

## 150 వైద్య శిబిరాల పేషెంట్లకు నెల రోజుల పాటు ఉచిత వైద్య సేవలు

### ఒంగోలు మున్సిపాలిటీకి 150 ఏళ్లు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)**
ప్రజల ఆరోగ్యానికి 150 ఉచిత వైద్య శిబిరాలు... మరపు రాని ఇటువంటి చారిత్రక కార్యక్రమంలో ఒంగోలు నగర పౌరుల ఆరోగ్య సంరక్షణ కోసం శ్రీరామ్ హాస్పిటల్ సైతం 4 చోట్ల వైద్య శిబిరాలను నిర్వహించింది. ఈ శిబిరాలలో మన శ్రీరామ్ హాస్పిటల్ సీనియర్ వైద్యులు పాల్గొని అందరినీ పరిశీలించి తగిన పరీక్షలు ఉచితంగా నిర్వహించి కావాల్సిన మందులు కూడా ఉచితంగా అందించడం జరిగింది. ఒంగోలు గద్దలగుంట ఆర్ పీ రోడ్డు, దేవుడు చెరువు కాలనీ, పోతురాజు పాలెం, పీర్ల మాన్యం ప్రాంతాలలో నిర్వహించిన ఈ వైద్య శిబిరాలలో మొత్తం 408 మంది పాల్గొని ఈ ఉచిత వైద్య సేవలను అందుకున్నారు. ఇందులో ఆర్పీ రోడ్డులో నిర్వహించిన వైద్య శిబిరంలో 205 మంది కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడం విశేషం. అలాగే ఆదివారం ఒంగోలు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ఈ 150 ఉచిత వైద్య శిబిరాల్లో పాల్గొన్న వారందరికీ ఒంగోలులోని శ్రీరామ్ హాస్పిటల్లో నెల రోజుల పాటు ప్రత్యేక ఉచిత వైద్య సేవలు అందించబడును. 150 వైద్య శిబిరాల్లో ఎక్కడ పాల్గొన్న వారైనా, శిబిరంలో పొందిన ఓపి చీటీని వెంట తీసుకుని, ఒంగోలు-గుంటూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వెనుక ఉన్న శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ను సంప్రదిస్తే పేషెంట్లకు అవసరమైన తదుపరి చికిత్స ఈరోజు నుంచి ఒక నెల రోజుల పాటు ఉచితంగా అందించబడతాయి. ఈ నాలుగు శిబిరాల్లో చీఫ్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ చాపల వంశీ కృష్ణ, హై రిస్క్ ప్రెగ్నెన్సి స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారి, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ధీరజ్ బాబు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ పురాణపు మహిత, జనరల్, లేపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ పిన్నక ప్రశాంత్, చిన్న పిల్లలు, పురిటి బిడ్డల వైద్య నిపుణులు డాక్టర్ కలంకుంట్ల గంగా సాగర్రెడ్డి, ఆర్ఎమ్ఓ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, మార్కెటింగ్ మేనేజర్ మనీ, హాస్పిటల్ నర్సింగ్, ల్యాబ్, ఆప్తాల్, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది పాల్గొన్నారు. ఇంతటి బృహత్తర, చారిత్రాత్మక కార్యక్రమాన్ని తలపెట్టిన జిల్లా కలెక్టర్ రాజా బాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్లకు, మాకు ఈ గొప్ప కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన డిఎంహెచ్ ఓ వెంకటేశ్వర రావు కి ధన్యవాదాలు తెలియజేశారు.

---

## 26న ఒంగోలులో దళిత సాంస్కృతిక అవార్డుల ప్రధాన సభ

### పోస్టర్ను ఆవిష్కరించిన దళిత నేత నీలం నాగేంద్రరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)**
ఈ నెల 26న మహాకవి గుర్రం జాషువా 131వ జయంతి సందర్భంగా ఒంగోలులో జరుగు దళిత సాంస్కృతిక, రచన అవార్డుల పోస్టర్ ను దళిత నేత నీలం నాగేంద్రరావు ఆవిష్కరించారు. స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు దళిత ప్రజా సంఘం కన్వీనర్ ఎల్లుట్ల వరుణ్ తేజ మాట్లాడుతూ మహాకవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో రాష్ట్రవ్యాప్తంగా దళిత సాంస్కృతిక ఉద్యమకారులు రచయితలకు అవార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం కూడా ఒంగోలు అంబేద్కర్ భవన్ లో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సంవత్సరం కూడా రాష్ట్రవ్యాప్తంగా సాహిత్య ఉద్యమ రంగాలలో విశేష సేవలు అందించిన దళిత మేధావులకి సన్మానంతో పాటు క్యాష్ అవార్డులు కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంద కృష్ణ మాదిగ, చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్రావు, ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, హైదరాబాద్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ రచయిత జివి రత్నాకర్, దళిత నేత నీలం నాగేంద్రరావు, తదితరులు పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ వాదులు, దళిత రచయితలు, కవులు, కళాకారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలుగు దళిత ప్రజా సంఘం కన్వీనర్ వెల్లుట్ల వరుణ్ తేజ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ పాల్గొన్నారు.

# నూజెళ్ళపల్లి దళితుల ఆకాంక్ష, ఆత్మగౌరవ ప్రతీక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం

## ఆర్చి నిర్మాణం కోసం ఉద్యమం ఉధృతం చేద్దాం
## కెవిపిఎస్ రౌండ్ టేబుల్ సమావేశం పలు వక్తలు పిలుపు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 13)**

జె పంగులూరు మండలం నూజెండ్లపల్లి గ్రామంలోని దళితుల ఆకాంక్ష అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం మరియు ఆర్చి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని దానికోసం జరిగే ఉద్యమంలో దళిత ప్రజా సంఘాలన్నీ భాగస్వామ్యం కావాలని ఒంగోలులోని ఎల్‌బీజీ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముందుగా నూజెండ్లపల్లి గ్రామం నుంచి హాజరైన దళితుల తరపున గ్రామ కమిటీ నాయకులు విప్పర్ల భాను మాట్లాడుతూ తమ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం, ఆర్చి నిర్మించుకోవడం తమ రాజకీయ ప్రయోజనం కోసం కాదని, తమ ఆత్మగౌరవానికి, సామాజిక గౌరవానికి సంబంధించిన అంశమని తెలిపారు. గ్రామ దళితులంతా కలిసి విగ్రహం, ఆర్చి నిర్మాణం కోసం కోరుతున్నప్పటికీ అధికారులు అనుమతులు ఇవ్వకుండా కాలయాపన చేయడం బాధాకరమన్నారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశంలోని ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించే రాజ్యాంగ వ్యవస్థకు ప్రతీకగా నిలిచారని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో చట్టబద్ధంగా విగ్రహం ఏర్పాటు చేసుకోవాలనే ప్రజల ఆకాంక్షను అధికారులు సానుకూలంగా పరిశీలించాలని కోరారు. రాష్ట్ర దళిత సేన జిల్లా అధ్యక్షులు పీకా మధుసూదన్ రావు మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహం అంటే కేవలం ఒక విగ్రహం కాదని, దళితుల ఆత్మగౌరవానికి, సమానత్వానికి, రాజ్యాంగ హక్కులకు, సామాజిక న్యాయానికి ప్రతీక అని అన్నారు. నూజెండ్లపల్లి దళితుల డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఢీకొల్లి ఏడుకొండలు మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, సమానత్వ సూత్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి అంబేద్కర్ విగ్రహం, ఆర్చి నిర్మాణానికి అనుమతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూజెండ్లపల్లి దళితులు గత 40 రోజులుగా చేస్తున్న ఉద్యమాన్ని అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులు ఎదుర్కొంటున్న వివక్ష, సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. దళితుల సమస్యపై ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం, అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడం ఆందోళనకరమన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి జుజ్జూరి జయంతిబాబు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అనేది దళితుల హక్కుల కోసం జరిగిన పోరాటాల చరిత్రను గుర్తుచేసే అంశమన్నారు. నూజెండ్లపల్లి ప్రజల డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఐఎల్‌పీ పార్టీ నాయకులు దాసరి సుందరం మాట్లాడుతూ సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఈ అరాజ్యాంగం చూపిన మార్గంలో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి ఎం అంజయ్య మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశాలపై ప్రజా సంఘాలన్నీ ఐక్యంగా నిలబడాలని అన్నారు. డీబిఆర్‌సీ నాయకులు బి శరత్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం దళితులు చేస్తున్న పోరాటానికి ప్రజా సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. వీఆర్వో అసోసియేషన్ నాయకులు ఎం మోషే మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారులు కాలయాపన చేయకుండా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అడ్వకేట్ జి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు చట్టబద్ధంగా కోరుతున్న విగ్రహం, ఆర్చి నిర్మాణ అంశాన్ని అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య మాట్లాడుతూ నూజెండ్లపల్లి దళితుల పోరాటానికి రైతాంగం, ప్రజా సంఘాలు అండగా నిలుస్తాయని తెలిపారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె ఎఫ్ బాబు మాట్లాడుతూ యువత సామాజిక న్యాయం, సమానత్వం కోసం జరుగుతున్న పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సి హెచ్ వినోద్ మాట్లాడుతూ, విద్యార్థి, యువజన సంఘాలు నూజెండ్లపల్లి దళితుల న్యాయమైన డిమాండ్‌కు మద్దతుగా నిలుస్తాయని అన్నారు. సమావేశంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడిన అంశాలను దృష్టిలో పెట్టుకొని కంకణాల ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ, దళితులు తమ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరితే, దానిని వివక్షతో లేదా నిర్లక్ష్యంతో చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు దళితుల సమస్యల పై స్పందించి పరిష్కారం చూపాల్సి ఉండగా, నూజెండ్లపల్లి విషయంలో ఇప్పటివరకు అటువంటి జరగలేదు. భవిష్యత్తులో రాజకీయాలకు అతీతంగా దళితుల ఆకాంక్షను గౌరవించి అధికారుల పై ఒత్తిడి తెచ్చి సమస్యను పరిష్కరించుకునే విధంగా ఉద్యమం మరింత ఉధృతం చేయాలని నూజెండ్లపల్లి దళితుల సమస్య కేవలం ఒక గ్రామానికి సంబంధించినది కాదని, ఇది దళితుల ఆత్మగౌరవం, సమానత్వం, రాజ్యాంగ హక్కులు, సామాజిక న్యాయం కోసం జరుగుతున్న పోరాటమని అన్నారు. గత 40 రోజులుగా దళితులు చేస్తున్న ఉద్యమానికి ప్రభుత్వం వెంటనే స్పందించి విగ్రహం, ఆర్చి నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజా సంఘాలను కలుపుకుని ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించారు.

## వైన్ షాపుల లైసెన్స్‌లకు ఏడాది పొడిగింపు
## ఎక్సైజ్ సీఐ డి మౌలాలి




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 13)**

కందుకూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 21 వైన్ షాపుల లైసెన్స్‌లను మరో ఏడాది కాలానికి రెన్యూవల్ చేసుకునే అవకాశం కల్పించినట్లు ఎక్సైజ్ సీఐ డి మౌలాలి తెలిపారు. ఆదివారం ఉదయం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 21 వైన్ షాపుల లైసెన్స్‌దారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత లైసెన్స్ కాలం ముగిసిన అనంతరం 2026 అక్టోబరు 1 నుంచి 2027 సెప్టెంబరు 30 వరకు లైసెన్స్‌లను ఏడాది కాలానికి రెన్యూవల్ చేసుకోవచ్చని తెలిపారు. రెన్యూవల్ చేసుకోవాలనుకునే లైసెన్స్‌దారులు తమ లైసెన్స్ ఫీజుపై 38 శాతం రెన్యూవల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీలోగా రెన్యూవల్ ఫీజును తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా రెన్యూవల్ ఫీజు చెల్లించని వైన్ షాపులకు తిరిగి టెండర్ ప్రక్రియ నిర్వహిస్తామని సీఐ తెలిపారు. టెండర్‌లో పాల్గొనే ప్రతి దరఖాస్తుదారుడు రూ.3 లక్షల అప్లికేషన్ రుసుము చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ఒక్కో షాపునకు కనీసం నలుగురు దరఖాస్తుదారులు ఉన్నప్పుడే లాటరీ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 250 మట్టి విగ్రహాల పంపిణీ





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 13)**

మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక మెయిన్ బజార్‌లో గల రచ్చబండ దగ్గర ప్రభుత్వ ఆశ యాలకనుగుణంగా పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 250 మట్టి విగ్రహాలను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జవ్వాజి విజయభాస్కరరావు, ప్రపంచ ఆర్యవైశ్య సంఘం ఏపీ స్టేట్ సెక్రటరీ పోలేపల్లి జనార్ధన్‌రావు, మండల ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి కసెట్టి రవికుమార్, టిడిపి నాయకులు కోలగట్ల కాశీశ్వరరెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి వచ్చే గణేష్ ఉత్సవాలు ఆంధ్ర, తెలంగాణ లతో పాటు మరి కొన్ని రాష్ట్రాలలో అంగరంగ వైభవంగా జరుపుకుంటారన్నారు. మట్టి విగ్రహాలు పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మానవ దేహానికి మట్టికి ఎంతో ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి కస్సెట్టి రవికుమార్, నీలకంఠేశ్వర, వీరభద్రస్వామి, పట్టాభిరామస్వామి ఆలయాల ధర్మకర్తలు నేరెళ్ల సాంబశివరావు, నేరెళ్ల కార్తీక్, చిన మనగుండా సుబ్రహ్మణ్యం, జవాజి వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలకు వినాయకుడి మట్టి విగ్రహాలు, వినాయకుని వ్రత విధానం తెలియజేసే పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్ రామ సుబ్బారెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ నడికట్టు చిన్నకృష్ణారెడ్డి, కోలగట్ల భాస్కరరెడ్డి, కే శ్రీనివాసులు, కుందూరు చిన్నకాశిరెడ్డి, కోలగట్ల నారాయణరెడ్డి, నెహ్రూ యూత్ మండల అధ్యక్షులు బి పుల్లయ్య, బి రామకృష్ణారెడ్డి, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక చవితి అందరిలో వెలుగులు నింపాలి

రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు
అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు
నారుపల్లె జగన్ మోహన్‌రెడ్డి




**(షణ్ముఖ వెలుగు, దువ్వూరు, సెప్టెంబర్ 13)**

వినాయక చవితి ప్రతి ఒక్కరిలో వెలుగులు నింపాలని, అందరి కుటుంబాలలో సుఖసంతోషాలు చేకూరాలని తెలుగు రాష్ట్రాల్లోని రెడ్డి బంధువులు, ప్రజలందరికీ అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదనాన్ని లోకమంతా చాటుతూ మన సాంప్రదాయాన్ని విశ్వమంతా తెలుపుతూ, మరింత అనందాన్ని పంచాలని కోరుకుంటూ తెలుగు రాష్ట్రాల్లోని రెడ్డి బంధువులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు.

## సామాజిక సేవకు ఇస్కాన్ అభినందన
## షేక్ అబ్దుల్ గఫార్‌కు పురస్కారం

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 13)**



సామాజిక సేవా రంగంలో అందిస్తున్న సేవలకు గుర్తింపుగా కనిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్‌కు పురస్కారం లభించింది. కనిగిరిలో ఇస్కాన్ ప్రచార కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా పూజ్య శ్రీ రూపచైతన్యానంద ప్రభువు చేతుల మీదుగా ఇంటర్నేషనల్ హ్యూమన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలోని సోషల్ జస్టిస్ విభాగం అవార్డు సర్టిఫికెట్, మెమంటోలను అబ్దుల్ గఫార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రూపచైతన్యానంద ప్రభువు అబ్దుల్ గఫార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన చేస్తున్న సామాజిక సేవలు మరింత మందికి ఉపయోగపడాలని ఆకాంక్షిస్తూ, శ్రీకృష్ణుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని దీవించారు. సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సామాజిక సేవకు లభించిన ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. సమాజంలోని పేదలు, నిరుపేదలు, అవసరంలో ఉన్న వారికి తన వంతు సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. ఈ గుర్తింపును అందించిన నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు గ్రహీత షేక్ అబ్దుల్ గఫార్‌ను పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవా కార్యకర్తలు అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలనిఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు సభ్యుడు దేవకి వెంకటేశ్వర్లు, నరసరావుపేట ఇస్కాన్ ప్రతినిధి వైష్ణవ ప్రభుతో పాటు భక్త బృందం పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com